# ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!





## కాంగ్రెసొస్తే కరెంటు కష్టాలు

కాంగ్రెస్ వస్తే మళ్లీ పాత రోజులే వస్తయి. అప్పటి కష్టాలు మళ్లీ రైతులకు తప్పవు. గత పాలనలో రోజుకు రెండు, మూడు గంటలే కరెంటే వచ్చేది. అది కూడా ఎప్పుడు వస్తుం దో, పోతుందో తెలిసేది కాదు. రాత్రనక, పగలనక పంపుసెట్టు కాడికి, ఇంటికి తిరిగే టోళ్లం. తొమ్మిదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు కరెంటు మంచిగ ఇస్తున్నది.లో వోల్టేజీ, హైవోల్టేజీ గానీ, కోతలు గాని లేవు. నిరంతరం కరెంటు వస్తుంది. పగటి పూటనే పంటకు నీరు పట్టిస్తున్నం. కరెంటు కోసం ఆందోళన లేదు. రైతులకు కరెంటు సమస్య లేకుండా కేసీఆర్ ప్రభుత్వం చేసింది. ఎవు సానికి 24 గంటలు వద్దు.. మూడు గంటలు ఇస్తం. 10హెచ్‌పీ మోటర్ పెట్టుకోవాలని కాంగ్రెస్ నాయకులు అంటున్నరు. వాళ్లెవరు వద్దనేతందుకు..? మాకు ఇప్పుడున్న కరెంటే కావాలి.

**- మారు శేఖర్‌రెడ్డి, రైతు, మేడిపల్లి (మెట్‌పల్లి)**

## కాంగ్రెస్‌కు బుద్ధి చెబుతం..

కాంగ్రెస్ మళ్లీ రైతుల వెంట పడుతుంది. నాడు కరెంట్ ఇయ్యక గోసపెట్టింది. నీళ్లు ఇయ్యక నరకం చూపింది. ఇప్పుడు బీఆర్ఎస్ సర్కారుల 24 గంటల కరెంట్ వస్తంది. మేం ఏ బాధాలేకుంట పంటలు పండించుకుంటున్నం. ఇప్పుడే నాలుగు మెతుకులు నోట్లోకి పోతున్నయి. నాకు నర్సింగాపూర్‌లో రెండు ఎకరాల పొలం ఉంది. పసుపు, మక్క వేస్తున్న. కాంగ్రెస్ నాయకులు ఎవుసానికి మూడు గంటల కరెంటు చాలని అంటున్నరు. ఎట్లా చాలుతదో చెప్పాలి. 3హెచ్‌పీ మోటర్లు రెండు ఆరు గంటలు నడిపిస్తే రెండు ఎకరాలు మాత్రమే పారుతది. ఇంకా 10హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలని అంటున్నరట. ఆ మోటరు ఎవడు కొనిస్తడు. కాంగ్రెస్‌ను నమ్ముకుంటే నట్టేట మునిగినట్లే. కర్ణాటకలో రైతుల పరిస్థితి దారుణంగా ఉందని టీవీలల్లో వస్తుంటే చూసిన. ఆ పరిస్థితి మాకు రావద్దు. కాంగ్రెస్‌ను నమ్మం. ఎన్నికల్లో బుద్ధి చెబుతం.



**- ఈరిశెట్టి మోహన్, రైతు, నర్సింగాపూర్ (జగిత్యాల/ జగిత్యాలటౌన్)**

## వాళ్లు వచ్చేది లేదు.. సచ్చేది లేదు.



కాంగ్రెసోళ్లు మళ్లీ వస్తే రద్దయిన పాత పటేల్, పట్వారీ వ్యవస్థను తెచ్చే కుట్ర చేస్తరు. లంచాలు ఇస్తే రికార్డుల్లో అప్పుడు ఏదంటే అది రాసిండ్రు. భూమి కొలతలు, పేర్లు మార్చిండ్రు. ఊళ్లల్ల ఎప్పుడూ పంచాయితీలు, లొల్లిలే అయితుండె. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్నీ సక్కగ చేసింది. భూ రికార్డులను భద్రంగా ఉంచేందుకు ధరణి తెచ్చిండ్రు. నిజంగా ఇది మంచిగున్నది. ఇది వరకు ఆర్వోఆర్ చేస్తమని వేలకు వేలు తీసుకునేటోళ్లు. కానీ పనిమాత్రం చేయ్యకపోయేది. ఆఫీసుల చుట్టూ తిరిగితిరిగి చెప్పులరిగేది. ఇంకా పట్టా వచ్చేందుకు నెలలు పట్టేది. ఇప్పుడు ధరణితో ఒకటి రెండ్రోజుల్లో భూమి రిజిస్ట్రేషన్, పేరు మార్పిడి అయితంది. ఇదే మంచిగుంది. కాంగ్రెసోడు ఆటలు ఇక్కడ సాగయి. వాళ్లు వచ్చేది లేదు.. సచ్చేది లేదు.

**- కట్కం చిన్న నర్సయ్య, రైతు, వేములకుర్తి (మెట్‌పల్లి)**

## ధరణి ఉండాలె..



ధరణి వచ్చినంక మా భూములకు ఏం కాదనే భరోసా వచ్చింది. అందులో పేరుంటే భూమి కబ్జాకు గురవడం, మరొకరికి పేరు అక్రమంగా బదిలీ అనేది జరుగకుండా ఉంటంది. కాంగ్రెసోళ్లు అధికారంలోకి వస్తే మళ్లీ పాత రెవెన్యూ వ్యవస్థను తెస్తామంటున్రు. పూర్వపు పాత రికార్డుల్లో తప్పుల తడకగా ఇష్టారీతిగా పట్వారీ వ్యవస్థ చేతివాటం ప్రదర్శించి నమోదు చేయడం వల్ల భూ వివాదాలు ఎక్కువైనయి. ఎప్పుడూ పంచాయితీలే. తన్నుకునుడే. అవి ఉండద్దనే భూ రికార్డులకు రక్షణ కల్పించేందుకు కేసీఆర్ ప్రభుత్వం ధరణిని తెచ్చింది. అంత మంచిగ ఉన్నదానిని రద్దు చేస్తామని కాంగ్రెసోళ్లు మాట్లాడుతున్రు. రైతులు అప్రమత్తంగా ఉండాలె. పొరపాటున కూడా కాంగ్రెస్‌కు ఓటు వేస్తే మనకు మనమే ఇబ్బందులు కొనితెచ్చుకునే వాళ్లమవుతాం.

**- యాళ్ల తిరుపతిరెడ్డి, రైతు, మేడిపల్లి (మెట్‌పల్లి )**

# నువ్వద్దు.. నీ కరెంటద్దు

## కాంగ్రెస్‌ను నమ్మితే నిండా మునుగుడే



కరీంనగర్, నవంబర్ 21 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : 'కాంగ్రెస్ మొదటి నుంచి రైతు వ్యతిరేకిగా ఉన్నది. యాభై ఏండ్లకుపైగా పాలించినా రైతులకు చేసిందేమీలేదు. కరెంట్ సక్కగా ఇయ్యలె. నీళ్లు సక్కగా ఇయ్యలె. పంటలు ఎండిపో తున్నా పట్టించుకోలె. ఆఖరుకు అప్పుల బాధతో సచ్చిపోయినా ఆదుకోలె. మళ్లీ ఆ పార్టీ నాయకులు ఇప్పుడొచ్చి మాయమా టలు చెబుతున్రు. బీఆర్ఎస్ సర్కారు 24గంటల కరెంట్ ఇస్తాంటే.. మేమేదో చేస్తామంటూ నమ్మించే ప్రయత్నం చేస్తున్రు. మమ్మల్ని ఆగం చేయాలని చూస్తున్రు. మళ్లీ మేం మోసపోం. మా బతుకుల్లో మట్టి పోసుకోం' అని జిల్లా రైతులు స్పష్టం చేస్తున్నారు. బీఆర్ఎస్ సర్కారు రైతుల కోసం 24 గంటల కరెంట్, సాగునీరు, రైతుబంధు, రైతుబీమా ఇస్తున్న దని, అన్నదాతలు ఇప్పుడిప్పుడే సంతోషంగా బతుకున్నారని చెబుతున్నారు. కానీ, కాంగ్రెస్ ఓర్వలేకపోతున్నదని, అందుకే కక్షపూరితంగా వ్యవహరిస్తున్నదని, మంచి పథకాలను రద్దు చేస్తామంటున్నదని మండిపడుతున్నారు. ఎన్నికల్లో ఎలాగైనా లబ్ధిపొందాలన్న ఉద్దేశ్యంతో అబద్ధపు హామీలు, ఝూటా మాటలు చెబుతున్నదని విమర్శించారు. కర్ణాటకలో అలాగే చెప్పి నిండా మోసం చేసిందని, ఇప్పుడు ఇక్కడ ఇలాగే చేయాలని చూస్తున్నదన్నారు. కరెంట్‌పై పూటకోమాటతో పరేషాన్ చేస్తున్నదని, ఓసారి 3గంటల కరెంట్ సరిపోతుందని, అదెలా సాధ్యమంటే 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలని అంటున్నారని మండిపడుతున్నారు. అసలు వ్యవసాయ బోర్లకు ఆ మోటర్లు పెట్టుకుంటారా..? ప్రశ్నించారు. అవి పెట్టాలంటే ఒక్కో రైతుపై లక్షకుపైగా ఖర్చవుతుందని, ఆ పైసలు వాళ్ల ఇంట్ల నుంచి ఇస్తారా..? అని ధ్వజమెత్తారు. పెద్ద మోటర్లు పెట్టుకుంటే కరెంటు సరిపోతదా..? బావుల్లో, బోర్లలో నీళ్లు ఊర్త యా..? నీటి ప్రెషర్‌ను పైపులు తట్టుకుంటయా..? లోడ్ పడి ట్రాన్స్‌ఫార్మర్లు ఉంటయా..? అని ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి ఎద్దెర్కనా..? ఎవుసమెర్కనా..? నిలదీస్తున్నారు. సమైక్య రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో తాము ఎదుర్కొన్న చీకటి కష్టాలు మళ్లీ వద్దని రైతన్నలు ముక్తకంఠంతో స్పష్టం చేస్తారు. ఈ కాంగ్రెసోళ్లు మా బతుకులు ఆగం చేయాలని చూస్తున్నారని, వాళ్ల మాటలతో మోసపోమని స్పష్టం చేస్తున్నారు. రైతుకు అన్ని విధాలా అండగా నిలిచిన బీఆర్ఎస్ సర్కారునే మళ్లీ గెలిపించుకుంటామని చెబుతున్నారు.

- ఆ కరెంట్‌తో ఎకురమైనా తడుస్తదా..
- 10 హెచ్‌పీ మోటర్లతో ఏం ఫాయిదా..
- మమ్మల్ని అప్పల పాలు చేసేందుకేనా..
- ఒక్కో రైతు లక్ష రూపాయలు ఎక్కన్నుంచి తెస్తడు
- కాంగ్రెసోళ్లకు ఎద్దెర్కనా..? ఎవుసమెర్కనా..?
- పూటకో మాటతో ఆగం చేస్తున్రు
- వాళ్లను నమ్మొద్దు.. మేం మోసపోవుడద్దు
- స్పష్టం చేస్తున్న రైతులోకం

## నాటి కష్టాలు ఎన్నో పోయినయి..



తెలంగాణ వచ్చిన తర్వాత ఈ పదేండ్లలో కరెంట్ కోసం ధర్నా చేసిన రోజులే లేవు. 24 గంటలు ఉంటంది. అప్పట్ల మా రైతుల బతుకులు రోడ్ల మీద, మోటర్లు రిపేర్లు చేసే దుకాణాల దగ్గరనే ఉంటుండే. కరెంట్ కోసం ఎన్నో బాధలు పడ్డం. ఆందోళనలు చేసినం. కేసీఆర్ పాలనలో నాటి ఇబ్బందులు తప్పినయి. ఇప్పుడు కాంగ్రెస్ నాయకులు మూడు గంటల విద్యుత్ చాలు అంటున్నరు. ఇంకా 10హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలంటున్నరు. నా బుద్ధి తెలిసిన కాన్నుంచి అంత పెద్ద మోటర్లు వాడేటోళ్లను చూడలే. కాంగ్రెసోళ్లు తెలివి ఉండి మాట్లాడుతున్నరా..? లేదా అర్థమైతలేదు. వాళ్లు వస్తే కచ్చితంగా ఎవుసం ఆగమైతది. రైతు బతుకు మళ్లీ రోడ్డుమీద పడుతది.

**- సాంబారి గంగాధర్, రైతు, లక్ష్మీదేవిపల్లి, సారంగాపూర్**

## 10 హెచ్‌పీ మోటర్ వాని అయ్య కొనిస్తడా..?



మాది కథలాపూర్ మండలం భూషణరావుపేట. ఊళ్లే నాకు ఎనిమిదెకరాల భూమి ఉంది. ఎవుసానికి కాంగ్రెస్ నాయకులు 10 హెచ్‌పీ మోటర్లు పెట్టాలని అంటున్నరట. వాళ్లకు ఎద్దు ఎరుకనా..? ఎవుసం ఎరుకనా..? ఒక్క ట్రాన్స్‌ఫార్మర్‌కు ఎన్ని మోటర్లు నడుస్తాయో... ఎన్ని మోటర్లకు ఒక ట్రాన్స్‌ఫార్మన్ అవసరమమో తెలుసా వాళ్లకు..? ఇప్పుడు 24 గంటల కరెంట్‌తో ఏకష్టం లేకుండా పంటలు పండించుకుంటున్నం. ఏ రంది లేకుండా బతుకుతున్నం. అంతా మంచిగ ఉంటే వాళ్లేదో వచ్చి సక్కగ చేస్తమని మాట్లాడుడు వాళ్ల తెలివితక్కువ తనం. నేనొక్కటే అడుగుతున్నా.. 10హెచ్‌పీ మోటర్ వాళ్ల అయ్యకొనిస్తడా..? పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడేతే నడువది. అసలు మీకు అధికారం ఇచ్చేదెవరు..? మీరు పాలించేది ఎక్కడ. మీ పాలనతోనే కదా రైతుల బతుకు పదేండ్లు వెనక్కిపోయింది. ఆ రోజులు గుర్తుకువస్తేనే నిద్ర కూడా పట్టదు. మాకు ఇప్పుడే మంచిగుంది. ఈ సర్కారే మాకు కావాలి.

**- ముస్కు కృష్ణారెడ్డి, రైతు, భూషణరావుపేట(కథలాపూర్)**

## 10హెచ్‌పీ మోటర్ వాళ్లిస్తరా..?



రైతులు 10 హెచ్‌పీ మోటర్ పెట్టుకొని పొలానికి నీళ్లు పెట్టుకోవాలని రేవంత్ రెడ్డి అంటున్నడు. అంత పెద్ద మోటర్ పొలంకాడ ఎవరన్నా పెట్టుకుంటరా..? ఆ మోటర్‌కు రూ.లక్షకు మీదనే ఖర్చయితయి. మరి కాంగ్రెసోళ్లు కొనిస్తరా.. సోయి లేకుండా మాట్లాడితే నడువది. నాకు నా రెండెకరాల పొలం ఉంది. 3 హెచ్‌పీ మోటర్‌తో నీళ్లు పెట్టుకుంటున్నా. 24 గంటల కరెంట్ ఉంటంది. ఎప్పుడంటే అప్పుడు పోయి స్విచ్ ఒత్తి వస్తున్న. రంది లేకుంట ఎవుసం చేసుకుంటున్న. ఇప్పుడు కాంగ్రెస్ మూడు గంటల కరెంట్ ఇస్తం. 10హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలని పిచ్చి మాటలు మాట్లాడుతంది. ఆ పార్టీ నాడు పెట్టిన బాధలు ఇంకా ఎవరూ మర్చిపోలేదు. మాకు ఇప్పుడున్న కరెంటే కావాలి. ఈ సర్కారే ఉండాలి.

**- కనక రవి, గొల్లపల్లె (జగిత్యాల/ జగిత్యాలటౌన్)**

## రైతులపై మోయలేని భారం..



కాంగ్రెస్ చెబుతున్నట్లు 10హెచ్‌పీ మోటర్ వాడకం అనేది ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతూ రైతులను ఆగం జేత్తున్నరు. పైన మోటర్ అయితే 3హెచ్‌పీ, నీళ్లళ్ల మోటర్ అయితే 5 హెచ్‌పీ మోటర్లను రైతులు వాడుతరు. 10హెచ్‌పీ మోటర్ అనేది పరిశ్రమలల్ల వాడుతరు. గా మోటర్ రైతులు పెట్టాలంటే లక్ష రూపాయలకుపైగా ఖర్చు అత్తది. ఆ ఖర్చులు ఎవరు భరించాలే. కాంగ్రెస్ రైతులను అయోమయంలో పడేస్తుంది 10హెచ్‌పీ మోటర్ పెడితే ఇప్పుడు ఉన్న ట్రాన్స్‌ఫార్లర్లు పని చేయవు. మళ్లా కొత్తవి వేయాలంటే అయ్యే పనికాదు. అలాగే 10హెచ్‌పీ మోటర్ వాడుతే స్టార్టర్‌లతో పాటు పైప్‌లైన్ కూడా మార్చుకోవాలే, గివన్నీ రైతులకు అవసరమా..? మా మీద మోయలేని భారం పడుతది. కాంగ్రెస్ నాయకులు రైతులను ముంచేందుకే పూటకోమాట మాట్లాడుతున్నరు. ఇప్పుడున్న కరంటే మంచిగ ఉంది. టెన్షన్‌లేదు.

**- కోటగిరి గంగాధర్, రైతు, సుద్దపల్లి(పెగడపల్లి)**

## ఎవుసం లేక దుబాయ్ పోయిన..



మాది వంజరిపల్లె. రాష్ట్రం రాక ముందు మా ఊళ్లే ఎవుసం సక్కగ లేదు. కరెంట్ లేక, నీళ్లు రాక ఎటు చూసినా బీళ్లే కనిపిస్తుండె. రాత్రిపూట వచ్చే కరెంట్ కోసం పొలంకాన్నే కాపుగాసేది. వచ్చినా సగం మడి పారకముందే కరెంట్ మళ్లీ పోతుండె. ఇంకేం ఎవుసం చేత్తం. విసిగిపోయి కొన్నేండ్లు దుబాయ్‌కి వలసపోయిన. తెలంగాణ వచ్చిన తర్వాత మా ఊరికి తిరిగచ్చిన. ఎటు చూసినా పచ్చని పంటలే. ఇది మా ఊరేనా అనిపించింది. కేసీఆర్ సారు 24 గంటల కరెంట్, సాగుకు మస్తుగా నీళ్లియ్యవట్టే ఊరు ఇట్లా మారిందని మా వోళ్లు చెబితే చానా సంబురమైంది. దుబాయి బందేసి ఊళ్లే ఉన్న నా మూడెకరాలు సాగు చేసుకుంటున్న. నాకు అవసరం ఉన్నప్పుడు పోయి పొలానికి నీళ్లు పెట్టుకుంటున్న. కాంగ్రెసోడు మళ్లీ మూడు గంటల కరెంట్ అని కొత్త కథ షురూ చేసిండట. ఇంత మంచిగ ఉండగ వాన్ని ఎవడు రానిస్తడు.

**- గంగారాం, వంజరిపల్లె (జగిత్యాల/ జగిత్యాలటౌన్)**

## మమ్ముల ఇట్లా బతుకనియ్యరా..?



నాకు మా భూషణరావుపేటలో 8 ఎకరాల భూమి ఉంది. 24 గంటల కరెంట్‌తో రంది లేకుంటా ఎవుసం చేసుకుంటున్నం. ఇంకా వరదకాలువలో పుష్కలంగా నీళ్లు ఉంటున్నయి. సాగునీటి కష్టాలు లేవు. ప్రశాంతంగా సాగుతున్న మా బతులను ఆగం చేసేందుకు కాంగ్రెస్ నాయకులు కొత్త కథ షురూ చేస్తున్నరు. ఎవుసానికి 24 గంటలు వద్దు.. మూడు గంటలే చాలని, 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలని అంటున్నరు. ఎందుకు మమ్ముల ఇట్లా బతుకనియ్యరా..? మీరు వస్తే ఎవుసం ఆగమవుడు ఖాయం. మళ్లీ పాత కథే అయితది. మీ 3 గంటలు కరెంటు వద్దు.. మీరు మాకొద్దు. పూటకో మాట మాట్లాడే మిమ్ముల ఎవరూ నమ్మరు.

**- బద్దం మహేందర్‌రెడ్డి, యువరైతు, భూషణరావుపేట(కథలాపూర్)**

## తినే అన్నంలో మన్ను పోసుకున్నట్లే..



మాది జగిత్యాల మండలం ధరూర్. నాకు ఊళ్లే నాలుగెకరాల పొలం ఉంది. వరి వేస్తున్న. గతం లో మా రైతుల పరిస్థితి అధ్వానం గా ఉండె. కరెంట్ కోసం ఎన్నో ఇబ్బందులు పడ్డం. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే రెండు మూ డు గంటల కరెంట్ కోసం రాత్రిపూట బావులకాడికి పోయి పండేటోళ్లం. ఎకరం కూడా పారక పోయేది. మా కండ్ల ముందే పొలం ఎండిపోయేది. ఆ బాధలు ఇంకా కండ్ల ముందే ఉన్నయి. తెలంగాణ వచ్చిన తర్వాతనే మా రైతుల బతుకులు బాగుపడ్డయి. 24 గంటల ఫ్రీ కరెంట్ వస్తంది. మాకు నచ్చినపుడు స్విచ్ ఒత్తి నీళ్లు పెట్టుకుంటున్నం. అంతా మంచిగ ఉన్న టైంల కాంగ్రెస్ ఎవుసానికి మూడు గంటల కరెంట్ ఇస్తామంటోంది. 10హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలంటంది. ఆ మూడు గంటల కరెంట్ వద్దు.. అంత పెద్ద మోటర్లు వద్దు. తినే అన్నంలో మేం మన్నుపోసుకోం. ఆ పార్టీ వచ్చేది లేదు. సచ్చేది లేదు. ఓటుతో గుణపాఠం చెబుతం.

**- ద్యాగల రాజం, రైతు, ధరూర్(జగిత్యాల/ జగిత్యాలటౌన్)**

## ధరణిని తీసేస్తే మళ్లీ కష్టాలే..



గత ప్రభుత్వాల పాలనలో భూమి రికార్డుల బాధలు అన్నీ ఇన్నీ కావు. పహాణీల్లో తపలు, పేరు మార్పిడి కోసం మండల ఆఫీసుల చుట్టూ నెలల తరబడి తిరిగేది. వీఆర్వో, ఆర్ఐకి ఎంతో కొంత ముట్ట జెప్పనిదే పనులయ్యేటివి కావు. మేం ఎవుసం చేసుకోవన్నా..? అధికారుల చుట్టూ తిరుగన్నా అర్థంకాకపోతుండె. కేసీఆర్ సారు వచ్చిన తర్వాత మా భూములకు భద్రత ఏర్పడింది. ధరణి పోర్టల్ తెచ్చి రైతుల బాధలు తీర్చిండు. అప్పట్ల రైతుల భూములు రైతులకు తెల్వకుండనే ఇంకొకరి పేర్ల మీదికి మారుతుండె. కానీ ఇప్పుడు అట్లా కాకుండా సర్వ హక్కులు మాకే ఉన్నయి. మేం వేలిముద్ర పెట్టనిదే ఇంకొకరి పేరుమీదికి మారనే మారది. అట్లాంటి ధరణిని కాంగ్రెసోళ్లు తీసేస్తామంటున్నరు. మళ్లీ పాత కథే అయితది. పటేల్, పట్వారి వ్యవస్థ మాకు వద్దు.

**- కుంబం వీరారెడ్డి, రైతు, పూడూర్, కొడిమ్యాల మండలం, జగిత్యాల జిల్లా**

## కౌలు ఒప్పంద చట్టం తేస్తే ఇబ్బందులే



కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ రైతును ఆగం చేయాలని చూస్తంది. అప్పుడు ఏండ్ల కొద్ది పాలించి నాశనం పట్టించింది. ఇప్పుడు కౌలు ఒప్పంద చట్టం తెస్తామంటున్నది. రెవెన్యూ రికార్డుల్లో పాత కాలం నాటి అన్ని కాలంలు పెడతామని అంటంది. అట్లా అయితే మాకు, వాళ్లకు పంచాయితీ పెట్టినట్లే. ఏండ్ల కొద్ది దున్నుకొని భూమి వాళ్లదే అనే అవకాశం ఉంటుంది. దీని ద్వారా లేని సమస్యలు కొనితెచ్చుకున్నట్లు అయితది. భూములకు రక్షణ ఉండదు. వీఆర్వో, వీఆర్యే వ్యవస్థను తీసుకొచ్చి రైతుల వద్ద లంచాలకు పీడించాలని కాంగ్రెస్ చూస్తంది. మాకు భూమాత పోర్టల్ వద్దు. ధరణి పోర్టలే బాగుంది. అప్పటి బాధలు ఇప్పుడు లేవు.

**- భూక్య రూప్లా నాయక్, రైతు, గంగరాం తండా, కొడిమ్యాల, జగిత్యాల జిల్లా**

# ధరణి ఎత్తేస్తే దోపిడే..

- మళ్లీ ఎనకటి 'కాలం' వస్తది ● పైరవీకారులు రాజ్యమేలుతరు ● భూముల పంచాయితీలు మొదలైతయ్
- రైతులను కాంగ్రెస్ ముంచాలని చూస్తున్నది ● ఆ పార్టీ నాయకులను నమ్మేది లేదు ● ఆగ్రహం వ్యక్తం చేస్తున్న రైతన్నలు

కరీంనగర్, నవంబర్ 21(నమస్తే తెలంగాణ ప్రతినిధి) : గతంలో భూమి హక్కులకు సంబంధించి అనేక రికార్డులు ఉండేవి. ముఖ్యంగా రెవెన్యూ అధికారుల చేతుల్లో 11 రకాల రికార్డులు నిర్వహించేవారు. ప్రభుత్వ, ప్రైవేట్, రైతు ల భూములు ఇలా అన్ని రకాల భూముల వివరాలు వాళ్ల చేతుల్లోనే ఉండేవి. ఒక్కో రికార్డులో మళ్లీ పదుల సంఖ్యలో కాలమ్స్ ఉండేవి. అధికారులే రాతపద్ధతిలో ఆ లెక్కల్లో మార్పు లు, చేర్పులు చేసేవాళ్లు. ఇక్కడే విచ్చలవిడి అవినీతి జరిగేది. ముఖ్యంగా పహాణీలో అక్రమాలకు అంతులేకుండాపోయింది. బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకు వచ్చిన ధరణిలో ఉన్న రికార్డులో మార్పులు, చేర్పులు చేసే అధికారాన్ని కిందిస్థాయి అధికారులకు లేకుండా చేసింది. ఏదైనా సమస్య ఉంటే రైతు దరఖాస్తు పెట్టుకున్న తర్వాత.. కలెక్టర్ మాత్రమే పరిశీలించి మార్పు చేసే అవకాశం కల్పించింది. గతంలో మాదిరిగా వీఆర్వోలు, ఆర్ఐలు, ఎమ్మార్వోలు, ఆర్డీవోలు ఇష్టం వచ్చినట్టు రికార్డులు మార్చే సంస్కృతికి చరమగీతం పాడింది. ఏకంగా వీఆర్వో వ్యసవ్థను రద్దు చేసింది. అయితే, ఇటీవల కాంగ్రెస్ నాయకులు ధరణిని రద్దు చేసి పాత పద్ధతినే తెస్తామని చెబుతుండడంతో రైతుల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. పాత పద్ధతి తెస్తే మళ్లీ రైతులు భిక్షమెత్తుకోవాల్సి వస్తుందని ఆందోళన చెందుతున్నారు. పైరవీకారులు రాజ్యమేలుతారని, లంచావతారులు పుట్టుకొస్తారని, ఏ చిన్న పనికైనా అధికారులు తమ చుట్టూ ఏండ్ల తరబడి తిప్పుకుంటారని, రికార్డులు తారుమారు చేసి ఒకరికొకరికి మధ్య పంచాయితీలు పెట్టిస్తారని వాపోతున్నారు. కాంగ్రెస్ నాయకులు రైతులను ముంచాలని చూస్తున్నదని మండిపడుతున్నారు. ఎట్టి పరిస్థితిలోనూ వారిని నమ్మేది లేదని, తప్పకుండా బుద్ధి చెప్తామని స్పష్టం చేస్తున్నారు.

## మాకు ధరణే కావాలి..



ఏండ్ల కొద్ది భూమి రికార్డులు సరిగ్గా లేక ఆఫీసుల చుట్టు తిరిగితిరిగి ఆగమైనం. ఎవ్వరూ పట్టించుకోలె. నాడు ఆఫీసర్లదే రాజ్యం. వాళ్లు అడిగినంత ఇయ్యాల్సిందే. లేదంటే పనికాకపోతుండె. ఇప్పుడు కాంగ్రెస్ ధరణి తీసేస్తాం అంటే ఊరుకునేటోడు ఎవ్వడూ లేడు. రికార్డుల్లో గతంలో ఉన్నట్టు పట్టేదారు, అనుభవదారు, మాన్యందారు కాలమ్స్ పెడితే మళ్లీ కథ మొదటికే వస్తది. మళ్లీ భూ సమస్యలు వచ్చి పడుతయి. గతంలో పట్టేదారు, అనుభవదారులను ఆసరాగా చేసుకొని వీఆర్వోలు లంచాలు తీసుకొని రికార్డులను తారుమారు చేసేవారు. దీనిపై ఊళ్లే ఎపడూ పంచాయితీలు అయ్యేటివి. అలాంటి రోజులు మాకు వద్దు.

**- గడ్డం నర్సయ్య రైతు పూడూర్ కొడిమ్యాల మండలం, జగిత్యాల జిల్లా**

## మళ్లా దళారుల రాజ్యం తెస్తరా..?



మాది కథలాపూర్ మండలం భూషణరావుపేట. మాకు ఊళ్లే తొమ్మిదెకరాల భూమి ఉంది. గతంలో ఎక్కడ చూసినా భూ సమస్యలే ఉండె. పేరు మార్చుకోవాలన్నా, పట్టా కావాలన్నా అంతా దళారులదే రాజ్యం. వాళ్లు చెప్పినంత ఇచ్చి పని చేసు కోవాలె. అట్లా ఉండే పరిస్థితి. కానీ తెలంగాణ వచ్చిన తర్వాత ధరణి పోర్టల్ తెచ్చి అన్నీ సమస్యలకు చెక్ పెట్టిన్రు. మా అత్తమామల నుంచి ఎకరం నర భూమిని ఐదు నిమిషాల్లోనే నాపేరు మీదికి వచ్చింది. మళ్లీ కాంగ్రెస్ నాయకులు ధరణిని రద్దు చేస్తాం అని అనడం విడ్డూరంగా ఉంది. అంటే మళ్లా దళారుల రాజ్యం తెస్తరా..? ధరణి వచ్చినంకనే ఈజీగా భూమి రిజిస్ట్రేషన్లు అవుతున్నయి. రైతుల భూములకు భద్రత ఏర్పడింది. మళ్ల పటేల్ పట్వారీ వ్యవస్థ అస్తే అధికారుల చుట్టూ తిరుగుడు మోపైతది. ఇంత మంచి విధానాన్ని రద్దు చేస్తామని అన డం కాంగ్రెస్ నాయకులకు సిగ్గుచేటు. అందుకు మేం సపోర్టు చేయడం

**- గడ్డం రమ్యరెడ్డి, మహిళా రైతు, భూషణరావుపేట(కథలాపూర్)**

## ధరణిని ఎత్తివేస్తే మళ్లీ లొల్లులే..



ధరణి పోర్టల్‌ను ఎత్తివేయాలని కాంగ్రెస్ నాయకులు అంటున్నరు. అట్లయితే మళ్లీ రైతుల మధ్య చిచ్చు పెట్టినట్లే. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రైతుల భూములకు రక్షణ లేకుండా పోయింది. ఎవరి ఇష్టం వచ్చినట్టు వారు రెవెన్యూ రికార్డుల్లో పేర్లు నమోదు చేసుకున్నారు. అధికారులు వారికి సహకరించారు. వాళ్లకు అన్నీ పనులు అయినయి. సీఎం కేసీఆర్ ధరణి పోర్టల్ పెట్టి ప్రతి రైతుకు పట్టాదారు పాస్‌పుస్తకాలు అందించారు. వెబ్‌సైట్‌లో సర్వే నంబర్ కొడితే చాలు చాలు ఎవరి పేరు మీద ఎంత భూమి ఉంది..? ఉన్నది తెలుసుకోవడం సులువు. కాంగ్రెస్ ధరణిని ఎత్తివేస్తే మోసం జరుగుతది. కౌలు రైతులకు రైతుబంధు అందుతుంది. పోర్టల్‌లో కౌలుదారులు, అనుభవదారులకు స్థానం లభిస్తుంది. మళ్లీ గొడవలు ప్రారంభమవుతాయి. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెపుతాం.

**- ముస్కు లలితారెడ్డి, భూషణరావుపేట(కథలాపూర్)**